మార్కెట్‌యార్డును సందర్శించిన జాయింట్ డైరెక్టర్

మాట్లాడుతున్న మార్కెటింగ్‌శాఖ రాష్ట్ర జేడీ సయ్యద్ ఇఫ్తేకార్ నజీద్

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 12 : వేరుశనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సయ్యద్ ఇఫ్తేకార్ నజీబ్ అన్నారు. సోమవారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌యార్డును ఆయన సందర్శించారు. రైతులు, మార్కెట్ చైర్‌పర్సన్‌కు మధ్య జరిగిన గొడవ, ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందరాదని, గిట్టుబాటు ధర కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. కాగా, మార్కెట్ చైర్‌పర్సన్ అరుణపై దాడిచేసిన ఏడుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాములు తెలిపారు. మారి అనే మహిళను గుర్తించామని, మిగతా వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు.

'చంద్రయాన్ 3తో ప్రపంచానికి స్ఫూర్తి'

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 12 : చంద్రయాన్ -3 విజయంతో భారతదేశం ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిందని ఫిజిక్స్ ఫ్యాకల్టీ, రచయిత అరుణ్‌కుమార్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రకాశం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ తెలుగు సాహిత్య సదస్సులో అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. సాహిత్యం పరంగా తనను ఎంతగానో ప్రోత్సహిస్తున్న కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ మండ ప్రతాప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ధ్వజారోహణం

ధ్వజారోహణంని ర్వహిస్తున్న అర్చకులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 12: మండలంలోని పాలెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ధ్వజారోహణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యారాధన, హోమ బలిహరణం, గరుడ పొంగలి నివేదన, సంతానం లేనివారికి ప్రసాద వితరణ, ప్రబంధ పారాయణం, హోమం, బలిహరణ, బేరిపూజ, దేవతాహ్వానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఉత్సవ విగ్రహాలను హనుమత్ వాహనాలను ఊరేగించారు. అనంతరం భక్తులకు శేఖర్‌రెడ్డి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఈవో రంగారావు, సురేందర్, బాలస్వామి, వెంకటేశ్, గోపాలస్వామి, బాబయ్య, శివ, భక్తులు పాల్గొన్నారు.

బైలెల్లిన బోనాలు

కొల్లాపూర్ పట్టణంలో బోనాలతో ఊరేగింపుగా మహిళలు

- **కొనసాగుతున్న ఈదమ్మ ఉత్సవాలు**

కొల్లాపూర్, ఫిబ్రవరి 12 : కొల్లాపూర్ ఈదమ్మ దేవత ఉత్సవాలను పురస్కరించుకొని అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారంగా పట్టణంలోని గ్రామ దేవతలైన పోచమ్మకు ముందస్తు బోనాలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. సోమవారం సాయంత్రం కొల్లాపూర్, వరిదేలలో ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో బయలుదేరి ఆయా ప్రాంతాల్లోని పోచమ్మ దేవతకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొల్లాపూర్ పట్టణవాసులు రంగదాసువీధిలోను, పాత రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనుకాల, వరిదేల ఊర చెరువు కట్ట వెనుకాల ఉన్న పోచమ్మగుడి వద్ద, దళితుల బోనాలు ఆర్టీసీ బస్‌డిపో వద్ద, చౌటబెట్ల రోడ్డులో పోచమ్మ తల్లికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త మార్కండేయ జయంతి

అచ్చంపేటలో మార్కండేయ మహర్షి చిత్రపటానికి అభిషేకం చేస్తున్న భక్తులు

అమ్రాబాద్, ఫిబ్రవరి 12 : మండలంలోని దోమలపెంట భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలీలు భక్తమార్కండేయ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీలు మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు సునిధర్, సభ్యులు కోటయ్య, తిరుపతయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 12 : పట్టణంలోని శివాలయంలో సోమవారం మార్కండేయ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పర్వతాలు, సభ్యులు కోట కిశోర్, ధనరాజ్, శకుంతల, వేణు, నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నఏడీ ఆర్‌మ ల్లారెడ్డి

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Konapur Village కి చెందిన Dandugula Naresh S/o D. Venkataiah, aged 31 years, Occ: Business, R/o H.No.3-92, Konapur Village, Vangoor Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower** , Gandikota Sridevi W/o Dandugula Naresh, aged 23 years Occ: House wife, R/o H.No.3-92, Konapur Village, Vangoor Mandal, Nagarkurnool Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ వారు సదుపాట్లో ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Residential house No.3-92, extent 209 Sq.Yards, ward No.5 RCC roof plinth area 220 Sq.fts situated within the limits of Konapur H/o Rangapur Village, Vangoor Mandal, Nagarkurnool Dist., **Bounded by: East:** Road **West:** House of N. Lingamaiah, **North:** Open place of Md. Khaja, **South:** House of M. Venkataiah.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

యాంత్రీకరణతో కూలీల సమస్యకు చెక్

- **ఏడీఆర్ మల్లారెడ్డి**

బిజినేపల్లి, ఫిబ్రవరి 12 : యాంత్రీకరణ పద్ధతిలో పంటలను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని ఏడీఆర్ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం వ్యవసాయ పనిముట్లు, యంత్రాల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కూలీల కొరతను అధికమించడానికి పంట విత్తినప్పటినుంచి కోత దశ వరకు అవసరమైన అధునాతన వ్యవసాయ యంత్రాలు, వాటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు. అదేవిధంగా పత్తి, వరి విత్తే, వేరుశనగ పంటను తొలగించే యంత్రాలు, వివిధ రకాల పవర్‌వీడర్, ఫిల్లర్ వంటి అంతరకృషి పరికరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజయ్య, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, పుష్పావతి, శ్రావణ్, రైతులు ఉన్నారు.

రైతులకు అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

- **మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి**

వెల్దండ, ఫిబ్రవరి 12 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కృష్ణా జలాలను కాపాడుకుంటూ వస్తే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కృష్ణానదీ జలాల హక్కులను కేంద్రానికి కట్టబెట్టి రైతులకు అన్యాయం చేస్తున్నాడని మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి అన్నారు. నేడు కృష్ణానదీ జలాల హక్కుల కోసం బీఆర్ఎస్ తలపెట్టిన చలో నల్గొండ గోడపత్రికలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీ జలాల పకిరక్షణ కోసం రైతాంగం తరపున పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ హన్మంతునాయక్, నిరంజన్, ఉన్నారు.

నల్లగొండ సభకు తరలిరండి

వంగూరు, ఫిబ్రవరి 12 : నల్గొండలో నిర్వహించే సభకు మం డలం నుంచి పెద్దఎత్తునా బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి సోమవారం ప్రకటనలో కోరారు. ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరై వివరిస్తారన్నారు.

కాంగ్రెస్ పాలనలో రక్షణకరువు

కొల్లాపూర్ రూరల్, పిబ్రవరి 12 : సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఆడ పిల్లలకు రక్షణ కరువైందని తెలంగాణ దళిత దండోరా జిల్లా అధ్యక్షుడు కుమార్ మాదిగ ఆరోపించారు. సోమవారం కొల్లాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయన్నారు. ముఖ్యంగా భువనగిరిలోని గురుకుల హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినులు ర్యాగింగ్ మూలంగా ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా దళితులపై దాడులు కూడా పెరిగాయన్నారు. దళితులపై దాడులను అరికట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో తెలంగాణ దళిత దండోరా జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

15వేల మంది తరలింపునకు ఏర్పాట్లు..

అచ్చంపేట, ఫిబ్రవరి 12 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంగళవారం నల్లగొండలో నిర్వహించనున్న బహిరంగసభకు నియోజకవర్గం నుంచి దాదాపు 15వేల మందిని తరలించేందుకు బీఆర్ఎస్‌శ్రేణులు ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సూచన మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల తరలివెళ్లనున్నారు.

వెల్దండలో గోడపత్రికలనుఆ విష్కరిస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ఫిర్యాదులనుసీ స్వీకరిస్తున్నకలె క్టర్లు

- **కలెక్టర్ ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12: ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన వారి నుంచి 12 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించి ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. 12 ఫిర్యాదుల్లో 9 భూసమస్యలు, ఒకటి నీటి పారుదలశాఖ, ఒకటి వ్యవసాయశాఖ, మరొకటి డీఆర్‌డీవో శాఖకు చెందినవిగా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12: ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు అందాయి. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చిన అర్జీల్లో న్యాయం చేయాలని నాలుగు, భూమి పంచాయతీకి సంబంధించి ఐదు ఉన్నాయన్నారు. సమావేశంలో సిబ్బంది ఉన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్నఎస్పీ

మార్కెట్ చైర్‌పర్సన్‌పై దాడి హేయమైన చర్య

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 12 : ఆదివారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణపై జరిగిన దాడి హేయమైన చర్య అని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. సోమవారం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన నిరసనలో మాట్లాడారు. దోషులను గుర్తించి బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. ఆర్యవైశ్యవిద్యాకమిటీ చైర్మన్ శ్యాంసుందర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌పై భౌతిక దాడి చేయడం సరికాదన్నారు. అంతకుముందు పట్టణంలోని వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా బంద్ చేసి ప్రధాన రహదారి వెంట ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారికి, అచ్చంపేట ఎస్సై రాములుకు ఫిర్యాదు చేశారు.

అరుణపై దాడిని ఖండిస్తున్నాం..

అమ్రాబాద్, ఫిబ్రవరి 12 : అరుణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకుడు ఎర్రనాసర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కొనకపోవడంతోనే దాడి చేశారని మండిపడ్డారు.కార్యక్రమంలో ఎండీ జూర్, ధరమయ్య, శివ పాల్గొన్నారు.

అచ్చంపేటలో ఎస్సై రాములుకుఫి ర్యాదు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

ఉప్పునుంతలలో

ఉప్పునుంతల, ఫిబ్రవరి 12 : అరుణపై జరిగిన దాడి అమానుషమని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఖండించారు. విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై వ్యతిరేకతతో చైర్‌పర్సన్‌పై దాడిచేశారన్నారు. సమావేశంలో పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీను పాల్గొన్నారు.

గోడ కుర్చీ వేయించాడని ఉపాధ్యాయుడిపై ఆగ్రహం

కోడేరు, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలోని బాలికలు, బాలుర ప్రాథమిక పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు హోం వర్క్ చేయలేదని విద్యార్థులను గోడ కుర్చీ వేయించడంతో విషయం తెలిసిన తల్లిదండ్రులు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కోడేరులోని బాలికలు, బాలుర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రాంచంద్రయ్య 4, 5వ తరగతి విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చాడు. విద్యార్థులు కొందరు చేయకుండా పాఠశాలకు వచ్చారు. నోట్‌బుక్కులు చూసి ఎందుకు చేయలేదని, ఆదివారం సెలవు ఉన్నా ఏం చేశారని దాదాపుగా 10 మంది విద్యార్థులను గోడ కుర్చీ వేయించాడు. దీంతో విద్యార్థులు కొందరు నడవలేక ఇబ్బంది పడడంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. ఈ విషయంపై సదరు ఉపాధ్యాయుడు రాంచంద్రయ్యను వివరణ కోరగా నేను శివమాల వేశానని, ఎవరిని కొట్టలేదన్నారు. 2 నిమిషాలు గోడ కుర్చి వేయించి కూర్చొబెట్టినట్టు చెప్పారు. అదేవిధంగా దీనిపై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంను వివరణ కోర గా ఈ విషయం డీఈవో దృష్టికి తీసుకుపోనున్నట్లు చెప్పారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

కోడేరు, ఫిబ్రవరి 12 : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలకేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కోడేరుకు చెందిన ఆవుట కృష్ణవేణి అలియాస్ చంద్రకళను 15 ఏళ్ల కిందట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా సక్కినేనిపల్లికి చెందిన శ్రీను (38) వివాహం చేసుకున్నాడు. ఆడపిల్ల తప్పా ఇంట్లో ఎవరు మగ పిల్లలు లేకపోవడంతో శ్రీను ఇల్లరికం వచ్చాడు. కోడేరులోనే ఓ యజమానితో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఐదు నెలల నుంచి భార్యతో పాటు అత్తతో తరుచూ గొడవపడేవాడు. ఆదివారం రాత్రి పనులు ముగించుకొని వచ్చి భార్య, అత్తతో తీవ్రంగా గొడవపడ్డాడు. దీంతో ఇద్దరూ భయపడి పక్కింట్లోకి వెళ్లి నిద్రించారు. అర్ధరాత్రి ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్యతో పాటు కూతురు మంజుల, కుమారుడు రిషి ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

చర్యలుతీ సుకోవాలి

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 12 : జటప్రోల్ శివారులో దళితుల భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం తాసీల్దార్ హిమబిందుకు దళిత మహిళ లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళిత మహిళలు గోపాసి లక్ష్మి, లక్ష్మ మ్మ, కృష్ణవేణి, బుడ్డమ్మ, కురుమమ్మ మాట్లాడుతూ 42ఏండ్ల కిందట శ్రీశైలం ప్రా జెక్టు నిర్మాణంలో కృష్ణానది తిరుగు జలాలతో పాత జటప్రోల్ శివారులో తమ భూములు, ఇండ్లతోపాటు సర్వం కోల్పోయి దీనస్థితిలో ఉన్నామన్నారు. సర్వేనెంబర్62లో ఉన్న 32 ఎకరాల ప్రభుత్వ భూమిలో గుట్టలు, రాళ్లు చెట్లను తొలగించి చదును చేసుకొని కొన్నేండ్లుగా 16 మంది సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నాయన్నారు. కాగా కొందరు కాస్తులో ఉన్న దళితుల భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.

ప్లాస్టిక్‌ను నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 12 : ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పెయింటింగ్, కవితలు, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాల వేస్టేజ్‌ను నివారించాలని, జల కాలుష్యాన్ని తగ్గించి జీవరాశులను కాపాడాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం వెంకటరెడ్డి, నిరంజన్, శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నజి ల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి

ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, ఫిబ్రవరి 12 : మండలంలోని బొమ్మరాజుపల్లికి చెందిన గోపాల్ కూతురు పద్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న జిల్లా కరాటే, కబడ్డీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి తన అనుచరుల ద్వారా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు పంపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు విజయ్‌మాధవ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఫిబ్రవరి 12 : మండల కేంద్రానికి చెందిన సింగరాజు లక్ష్మమ్మ, మావిళ్ల సత్యమ్మలు సోమవారం మృతి చెందారు. బాధిత కుటుంబాలను సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య పరామర్శించారు. ఇరు కుటుంబాలకు రూ.5వేల చొప్పున అందజేశారు. ఆయన వెంట పుల్లయ్య, కిష్టాల్, శ్రీను ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

తాడూరు, ఫిబ్రవరి 12 : మండలంలోని పాపగల్ మాజీ సర్పంచ్ కసిరెడ్డి సువర్ణాబచ్చిరెడ్డిని గ్రామస్తులు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఐదేండ్లు తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసిన వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సర్పంచ్‌గా ఆమె సేవలు మరువలేమని పేర్కొన్నారు.

సమ్మె పోస్టర్ విడుదల

వంగూరు, ఫిబ్రవరి 12 : కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా చేపట్టిన ఫిబ్రవరి 16న చేపట్టిన సార్వత్రిక స మ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు శివరాములు కోరారు. ఈ సందర్భంగా గోడపత్రికను సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. బీజేపీ సర్కార్ అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహిస్తున్నది.

బల్మూరు ఎస్సైగా బాలరాజు

బల్మూరు, ఫిబ్రవరి 12 : బల్మూరు ఎస్సైగా బాలరాజు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన శేఖర్‌రెడ్డి వనపర్తి జిల్లాకు బదిలీపై వెళ్లారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి నుంచి బాలరాజు బదిలీపై బల్మూరుకు వచ్చారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చారకొండ, ఫిబ్రవరి 12 : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చే స్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తాసీల్దార్ ప్రమీల అన్నారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ధరణితో పాటు తదితర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్, డీటీ విద్యాధరి, ఏఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు.

'వేరుశనగ'కు గిట్టుబాటు ధర కల్పించాలి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12: వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. పంటకు సరైన ధరలు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత ధరలు పెట్టుబడికి కూడా సరిపోవడం లేదన్నారు. మార్కెట్లలో కమీషన్‌దారులు, ట్రేడర్స్, మార్కెట్ అధికారులతో కుమ్మక్కై ధరలను నియంత్రిస్తున్నారని విమర్శించారు. పంటకు రసీదులు ఇవ్వడం లేదని, మార్కెట్లలో దళారీలదే నడుస్తున్నదన్నారు. అధికారులు దళారీ వ్యవస్థను అడ్డుకోకపోవడం వల్లే అచ్చంపేట, కల్వకుర్తి మార్కెట్లలో గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. వినతిలో సీపీఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యుడు శ్రీనివాస్ ఉన్నారు.

అచ్చంపేటలో

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 12 : వేరుశనగ గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్‌తో కలిసి అచ్చంపేట మార్కెట్‌ను సందర్శించారు. అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అదనపుకలె క్టర్ కుమార్‌దీపక్‌కువిన తి పత్రంఅం దజేస్తున్న నాయకులు

'ఉమ్రా' యాత్రికులకు సన్మానం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12: జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా ముస్లిం మైనారిటీలు సోమవారం సన్మానించారు. స్థానిక జామ మసీదులో యాత్రకు వెళ్తున్న హాజ్రత్ మౌలానాషా సాహెబ్ దర్గా ముతవల్లి అలహాజ్ సాదిక్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ తండ్రి జనాబ్ మన్నాన్ సాహెబ్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు హబీబ్‌ఖాన్ పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీల తర్వాతనే నియామకాలు

కల్వకుర్తి, ఫిబ్రవరి 12 : తెలంగాణ గురుకులాల్లో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టకుండా నియామకాలు చేపట్టవద్దని గురుకుల జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 317 జీవో పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కొత్త వారికి నియామక పత్రాలు ఇస్తే 10 వేల మంది ఉద్యోగులు నష్టపోతారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ జేపీనగర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రదర్శన నిర్వహించారు

చికిత్స పొందుతూ మహిళ మృతి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 12 : ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. ఆవంచ గ్రామానికి చెందిన గుడ్లనర్వ సత్యమ్మ (36) ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఈ నెల 8న ఇంటి బయట పుర